ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 09 సెప్టెంబరు, 2024 | పేజీలు : 3

## ఆర్‌టిసి బస్సులను తిరిగి నడపాలి



### వర్షాల నష్టం అంచనాలను

# జాగ్రత్తగా రూపొందించాలి

### అనితా రామచంద్రన్ అధికారులకు ఆదేశం



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** గత నెల చివరి వారంలో, ఈనెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను పూర్తి జాగ్రత్తగా రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్, సహాయ ,శాశ్వత పునర్నిర్మాణ పనుల జిల్లా నోడల్ అధికారి, అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తో కలిసి ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన వివిధ రకాల నష్టం అంచనాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత నెల 30, 31 తో పాటు, ఈ నెల ఒకటి, రెండు మూడో తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు ,వరదలు రావడం జరిగిందని , దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం వంటివి జరిగాయని, వీటన్నిటిపై రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు తయారు చేసేందుకు అన్ని జిల్లాల ఆదేశించినట్లు ఆమె తెలిపారు. భారీ వర్షాల ప్రభావిత జిల్లాలలో నల్గొండ సైతం ఉందని, ఇందులో భాగంగా భారీ వర్షాల వల్ల నల్లగొండ జిల్లాలో ఎక్కడైనా మనుషులు, పశువులు చనిపోవడం, అలాగే పక్కాఇండ్లు, కచ్చా ఇండ్లు పూర్తిగా కూలిపోవడం, పాక్షికంగా దెబ్బతినడం, గుడిసెలు వర్షానికి కొట్టుకుపోవడం జరిగినట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంచనాలను తయారు చేసి వెంటనే సమర్పించాలని ఆమె ఆదేశించారు.అనంతరం నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు కేతేపల్లి మండలం,కేతేపల్లి నుండి కాశనగోడు వెళ్లే పంచాయతీరాజ్ రోడ్లు వర్షానికి దెబ్బతిన్నగా ఆ రోడ్డును పరిశీలించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు ,వరదల వల్ల ఆయా సెక్టార్ల వారిగా జరిగిన నష్టాన్ని అంకెలు,ఫొటోలతో సహా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్,నల్లగొండ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు



### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రజలంతా గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని సావర్కర్ నగర్, పద్మావతి కాలనీ, హనుమాన్ నగర్, బోయవాడ, విద్యానగర్ కాలనీ, అల్కాపూర్ కాలనీ, ఎన్జీ కాలేజీ హౌసింగ్ బోర్డ్, రవీంద్ర నగర్ లో గల వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి మంత్రి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాధుని కోరుకున్నట్లు తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ, ట్రాన్స్ కో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి,ఉత్సవ సమితి నాయకులు కర్నాటి విజయకుమార్‌లు పాల్గొన్నారు.

### విఘ్నేశ్వరుడి ఆశీస్సులు

# ప్రజలపై ఉండాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 46వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంగోతు బావుసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, సభ్యులు ప్రకాష్, ఉపేందర్, కళ్యాణ్, రాములు, వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



# రావి నారాయణరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో పోరాటం

### సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండః** భూస్వాముల పెత్తందారీ వ్యవస్థ కు వ్యతిరేకంగా... దున్నేవాడికె భూమి దక్కాలని ఆనాడు సాగి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన యోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు రావి నారాయణ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయం మగ్దూం భవనంలో రావి నారాయణ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో రావి అగ్రభాగాన నిలబడి నైజాం రాక్షస పరిపాలన వ్యతిరేకంగా పోరాటం సాగించడాని గుర్తుచేశారు.భారత పార్లమెంటరీ తొలి ఎన్నికల్లో మొదటి ప్రధాని నెహ్రూ కంటే అత్యధికంగా మెజార్టీతో ఓట్లతో సాధించి ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ఘనత రావి నారాయణ రెడ్డి కె దక్కిందన్నారు .తనకున్న వేలాది ఎకరాలు భూములను పేదలకు పంచిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రమేష్,ముండ్ల ముత్యాలు,లెనిన్ పాల్గొన్నారు

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో పాలేరు వాగు వద్ద ముంపుకు గురైన వరద బాధితులకు కత్రం ఛారిటుబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర సరుకులను,దుప్పట్లను పంపిణీ చేశారు. వరద బాధితుల ధీనస్థితిని చూసి మానవతా ధృక్పథంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డిని పారిశ్రామికవేత్త కత్రం కిరణ్‌రెడ్డిలకు వరద బాధితుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు చదువులు చెప్పిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మంది యువకులకు స్ఫూర్తిదాయకంగా శ్రీకాంత్‌రెడ్డి,కిరణ్‌రెడ్డిలు నిలవడం అభినందనీయమన్నారు.

## ఎల్‌ఓసి అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరుకు చెందిన రెహన్‌కు 2లక్షల 25వేల రూపాయల ఎల్‌ఓసిని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు , కోప్షన్ సభ్యుడు ముజ్జు, నాయకులు నల్లగంటి మల్లేశం , తిరందాసు నందు ,బ్రహ్మం , వెంకటేశం, శంకర్ , రాజేంద్ర ప్రసాద్ , కలీల్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాతి స్వామి తల్లి నరసమ్మ మరణించగా తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలు నరసమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహచారి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో పల్లెటి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మహేష్ భార్య మూడు సంవత్సరాల క్రితం మరణించడంతో వారి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె లకు తల్లితండ్రి లేకపోవడంతో విషయం తెలుసుకున్న గ్రామ యువత కలిసి ఆ చిన్నారులకు ఆదివారం రూ. 15,100లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరికేటి రమేష్, హనుమంతు, లింగయ్య, జగన్, గిరి, ప్రవీణ్, శ్రీను, నగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మండలంలో భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 25వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని అమరవరం గ్రామంలో ఊరకుంట చెరువు కింద భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.మండలంలో అనేక చెరువులు,కుంటలు తెగి తీవ్రమైన వరదలతో రైతాంగం నష్టపోయిందన్నారు. గ్రామాలలో రెవిన్యూ అధికారులు నష్టపోయి పంట పొలాలను సర్వే చేయాలని కోరారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు తేనె ధనయ్య,మైలబోయిన శివ, సిద్ధం సైదులు, కదిర సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రిటైర్డ్ ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి,జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డిలు కోరారు.ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖలలో పనిచేసే రిటైర్ అయిన వారిని క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో గుండ్రెడ్డి సైదిరెడ్డి, యూసూఫ్,సుందరి నాగయ్య,కొణతం సీతారాం రెడ్డి,పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, చిత్రం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ప్రైవేటు ఆసుపత్రిపై దాడి...



**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిపై మృతి చెందిన పసికందు కుటుంబ సభ్యులు, బంధువులు దాడి చేశారు. ఐదు రోజుల పసికందు మృతికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణం అని వారు ఆందోళనకు దిగారు. ఈ దాడిలో ఫర్నిచర్ ధ్వంసమైందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. పోలీసుల జోక్యంతో ఆందోళనను విరమించారు. డిండి మండలం ఎర్రారం సోమ్లా తండాకు చెందిన ఇస్లావత్ జ్యోతిని ప్రసవం నిమిత్తం భర్త రమేష్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఈనెల మూడున మగ బిడ్డకు జ్యోతి జన్మనిచ్చింది. బాబుకు కామెర్లు ఉన్నట్లు గుర్తించిన వైద్యుడు శిశువును తాను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురమ్మని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు శిశువును ఈనెల ఆరున ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. బాబు చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. వైద్యం పొందుతున్న సమయంలో శిశువుకు ఇబ్బందిగా ఉన్నట్లు గుర్తించి తాము బయపడుతూ డాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని తల్లితండ్రులు ఆరోపించారు. వైద్యుని నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మరణించాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రైవేట్ వైద్యం చేస్తున్న వైద్యుడు శిశువు మృతికి కారణమైన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు ఆగ్రహంతో ఆసుపత్రిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి చక్కదిద్దారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/కోదాడ:** వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఘాటుగా విమర్శించారు.ఆదివారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు తమ బిడ్డలని ఎన్నికలకు ముందు ప్రచారాలు చేసుకుని గెలిచిన తరువాత కన్న బిడ్డలను గాలికి వదిలేసి హైదరాబాద్‌లో మకాం వేశారని విమర్శించారు.కోదాడ ప్రజలు వరద భీభత్సంలో చిక్కుకుని నీళ్లు,తిండి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నష్టపరిహారం ఇప్పించడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.సిఎంతో మాట్లాడి వెంటనే ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.వరద నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు.నెమలిపురి గురుకుల పాఠశాల విద్యార్థులు మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఇది నాయకులకు కనబడటంలేదని ప్రశ్నించారు.పట్టణంలో పారిశుద్ధ్యం లోపించిందని దోమలు స్వైర విహారం చేస్తూ ప్రజలంతా అంటువ్యాధులతో,జ్వరాలతో మంచన పట్టారని ప్రభుత్వ హాస్పటల్‌లో రక్తం రిపోర్ట్ రావడానికి రోజుల తరబడి పడుతుందని పట్టించుకోవాల్సిననాయకులు జాడ లేకుండా పోయారని ఘాటుగా విమర్శించారు.రాజకీయాలకు అతీతంగా నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్,మండల పార్టీ అధ్యక్షుడు అక్కెనపల్లి జానకి రామాచారి,నల్ల భూపాల్‌రెడ్డి,ములుగురి నాగరాజు,తాళ్లూరి శ్రీనివాస్,గట్ల కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు,కల్వకుంట్ల భిక్షం,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం



**ప్రజాపక్షం/మోత్కూర్:** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మట్టి వినాయకులను పూజించాలని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, స్థానిక ఎస్సై దొమ్మేటి నాగరాజు అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ 199495 ఎస్ఎస్‌సి బ్యాచ్ సహకారంతో శ్రీకాంత చారి చౌరస్తా, పాత బస్టాండ్‌లో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగులద్దిన వినాయకులు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అన్నారు. మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య మాట్లాడుతూ పిఓపి విగ్రహాల ద్వారా పర్యావరణానికి హాని జరుగుతుందని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మండల అధ్యక్షుడు సత్యనాథ్, మున్సిపల్ చర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, గణగాని నరసింహా, మెట్టుమంగేష్, కొమ్మిడి ప్రభాకర్, బాలెంల మధు,, నిలిగొండ రమేష్, మరాటి నరసింహ, కలవల శోభన్ బాబు, మాజీ సర్పంచ్ బయన్ పిచ్చయ్య, మన భీమయ్య, దాసరి సోమయ్య, మనోహరాచారి, నీల యాకయ్య, నల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ సిడిఎఫ్ నిధులతో వీధి దీపాలు మంజూరు



**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిడిఎఫ్ నిధులతో చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులకు గాను ఒక్కొక్క వార్డులో 10 చొప్పున మొత్తం 100 వీధి దీపాలను మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. అడిగిన వెంటనే వీధి దీపాలను మంజూరు చేసిన ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , కోఆప్షన్ మెంబర్ ముజ్జు, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, సంకోజు బ్రహ్మం, గండూరి జనార్ధన్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/గట్టుప్పల/చండూరు:** గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన లారి డ్రైవర్ కొంక రమేష్ ఇటీవల కాలంలో విధి నిర్వాహణలో అకాల మరణం చెందారు. గత సంవత్సరంలోనే మృతుడి భార్య కూడా దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉండటంలో అనాధులుగా మిగిలిపోయారనే విషయంతో తన తోటి లారి డ్రైవర్స్ అండ్ ఆటో నగర్ ఇసుక లారీల యాజమానులు అంత కలిసి 1లక్ష11వేల రూపాయలు అందజేయగా, లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి 10వేలు , సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద రాంరెడ్డి 5వేలు రూపాయలు వ్యక్తి గతంగా ఆర్థిక సహాయంను ఇద్దరు చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో నగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శులు లగ్గోని అంజయ్య గౌడ్, కొండె శ్రీశైలం కురుమ, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దేవరబోయిన మహేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి భాత్క శేఖర్ , కొసనం శేఖర్‌రెడ్డి, కొత్త లింగస్వామి, రావుల శేఖర్, పుట్టుగాళ్ళ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకు యువతను తయారు చేయడమే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** దేశ రక్షణకు నేటి యువత తయారు చేయడమే లక్ష్యంగా శ్రీ సాయి వైష్ణవి అకాడమి పని చేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ గొట్టిపర్తి శ్రీకాంత్, అకాడమి డైరెక్టర్ జి కృష్ణలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమని వారి తల్లులు గొట్టిపర్తి భిక్షమమ్మ, గుడిపూడి వెంకమ్మల చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ అకాడమి ద్వారా సైనిక్ స్కూల్ తో పాటు రాష్ట్రీయ మిలటరీ స్కూల్, నవోదయ వంటి ఎంట్రన్స్ పరీక్షల కోసం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఫ్రీ డెమో తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్‌లో జనవరి 2025 వరకు 12, 15 సంవత్సరాల లోపు విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులను క్రమశిక్షణతో ఉండేలా తీర్చిదిద్ది వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం జబర్దస్త్ టీం సభ్యులు అకాడమి ప్రారంభం సందర్భంగా హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల వెంకన్న గౌడ్, జబర్దస్త్ టీం సభ్యులు వెంకిమంకి, చిత్రం శ్రీను, వినోదిని, హరిత, చిట్టిబాబు, నాగతేజ, నాగిరెడ్డి, లండన్ డ్రాయర్, పిట్టల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని పల్లెర్ల గ్రామంలో వస్తుపుల బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తుపుల బిక్షమయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుపుల సైదులు, వస్తువుల ఎల్లయ్య, మేడి చంద్రయ్య, సంఘపాక నరసింహ, వస్తువుల అంజయ్య మరియమ్మ,శివమ్మ లింగమ్మ, సుగుణ, వస్తుపుల మల్లేష్, సంఘపాక సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో లారీ క్లీనర్ మృతి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** లారీలో నిద్రిస్తూ గుండెపోటుతో వ్యక్తి మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆఫీస్ పక్కన గల శ్రీ సాయి ఫిల్లింగ్ స్టేషన్ నందు టి ఎస్ 05 యూ డి 3469 నెంబర్ గల లారీ క్యాబిన్ లో రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి లింగయ్య లారీ క్లీనర్ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా లింగయ్య లారీ యొక్క క్యాబిన్లోనే గుండెపోటుతో చనిపోయినట్లు తెలిపారు. మృతునీ భార్య కంభంపాటి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి .క్రాంతి కుమార్ తెలిపారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం/నందికొండః** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి డాక్టర్లుగా నియమితులై న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ సమక్షంలో ఆదివారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది విద్యార్థుల ఎత్తు, బరువు, సేకరించి వారికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. హాస్టల్ విద్యార్థులు తమ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొదట వారు విద్యార్థుల సిక్ రిజిష్టర్‌ను పరిశీలించి జ్వర లక్షణాలతో నమోదైన వారికి నిర్ధారణ పరీక్షలు చేసి అదేవిధంగా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున విద్యార్థులకు చికిత్సను అందించారు సిక్ రూంలో వారు విద్యార్థులతో మాట్లాడి వారికి ఆరోగ్య పరిశీలన చేశారు. జ్వర లక్షణాలున్న విద్యార్థులకు వారు మందులను పంపిణీ చేశారు అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నావా కన్వీనర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ చక్రపాణి డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ మత్స్యగిరి,డాక్టర్ కరుణాకర్,డాక్టర్ విష్ణు డాక్టర్ సురేష్,డాక్టర్ అర్జున్,రాకేష్ ,శంకర్ ,లాలూ నాయక్,కిషోర్‌లు పాఠశాలఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి



**ప్రజాపక్షం/నల్లగొండః** భూస్వాముల పెత్తందారీ వ్యవస్థ కు వ్యతిరేకంగా... దున్నేవాడికె భూమి దక్కాలని ఆనాడు సాగి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన యోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు రావి నారాయణ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయం మగ్దూం భవనం లో రావి నారాయణ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్,ముండ్ల ముత్యాలు,లెనిన్ తదితరులు పాల్గొన్నారు




**ప్రజాపక్షం/రామన్నపేట:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఉట్కూరి భగవంతు, వీరమళ్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, ఉట్కూరి కృష్ణ, యాదగిరి, బంగారు బాబు, సీహెచ్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్దామని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆయన మోటకొండూరు మండల కేంద్రంలో శనివారం రావి నారాయణ రెడ్డి 33వ వర్ధంతి కార్యక్రమానికి హజరై నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, బోలగాని అశోక్, జే.పాండు, పోశయ్య, రేగు పాండు, ఎండి అజీ మస్తాన్, సిద్ధి కుమారస్వామి, రేగుయాదయ్య, ఎండి గుంషి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి గారి 33వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి కార్యక్రమానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి బత్తిని నరేష్, సిపిఐ మండల నాయకులు, ఆత్మకూరు టౌన్ కార్యదర్శి పంజాల వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

**పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే**



**ప్రజాపక్షం/గుండాల:** పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వతంత్ర్య సమరయోధుడు రావి నారాయణ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించి పెత్తందార్ల వ్యవస్థను పెకిలించేందుకు పిడికిలి బిగించిన దిశాలి నమ్మిన సిద్ధాంతాన్ని తుది శ్వాస వరకు ఆచరించిన మహనీయుడు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత రావినారాయణరెడ్డి అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంలో భాగంగా తనకున్న 700 ఎకరాలలో 500 ఎకరాలు పేదలకు పంచిన ఘనత ఆయనది అని అన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రాజులను తరిమికొట్టి వేలాది ఎకరాలను పేదలకు పంచారని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, శ్రీను, జోసేఫ్, యాదయ్య, పుల్లయ్య, బిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆదివారం వారు జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, నాయకులు సురపంగ సుభాష్, జనగాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో ప్రాధాన్యత...



**ప్రజాపక్షం/నాంపల్లి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి నాయకులు బట్టు జగన్‌యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బడుగు బలహీన వర్గాలకు పదవుల్లో పెద్దపీట వేసిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బైకాని లింగం యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేతో కలిసి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా నియమితులైనా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి తుర్కపల్లి మండల నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్‌లు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. వీరులో జిల్లా అధ్యక్షులు, మండల నాయకులు ఉన్నారు.

## భువనగిరిలో జిట్టా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి ఉద్యమ కిరీటం అన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి విగ్రహాన్ని భువనగిరిలో అమరవీరుల స్తూపం పక్కన ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. భువనగిరి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని స్వరాష్ట్ర సాధన కోసం తనదైన శైలిలో పోరాటం సాగించిన వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆయన చనిపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన గుర్తుగా వెంటనే భువనగిరిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.